TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 36 మంగళవారం, మార్చి 03, 2026, పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# రాజ్యసభ సభ్యుల ఎంపికపై కీలక చర్చ

# తెరపైకి పలువురి పేర్లు

◆ రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్.. కీలక తేదీలు:

◆ నోటిఫికేషన్ విడుదల: ఫిబ్రవరి 26.

◆ నామినేషన్ల దాఖలు చేసే చివరి తేదీ: మార్చి 5.

◆ నామినేషన్ల పరిశీలన: మార్చి 6.

◆ నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 9.

◆ పోలింగ్: మార్చి 16, 2026 (ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు)

◆ ఓట్ల లెక్కింపు: మార్చి 16, 2026 సాయంత్రం 5 గంటలకు (పోలింగ్ ముగిసిన వెంటనే అనంతరం గెలిచిన అభ్యర్థుల ప్రకటన)



**వికారాబాద్, మార్చి 02:** వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగింది. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. . సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇంతకీ రాజ్యసభ ఎన్నికలు ఎప్పుడూ..?2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది.

## ఇరాన్- ఇజ్రాయెల్ సంక్షోభం

### దుబాయిలో ఇరుక్కుపోయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**హైదరాబాద్ :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. తన కుటుంబసభ్యుల చికిత్స కోసం దుబాయ్ వెళ్లిన ఆయన.. విమానాల రద్దుతో అక్కడే ఇరుక్కుపో యారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి తర్వాత గల్ఫ్ దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్, పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతున్నది. యూఏఈ, కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలతోపాటు విమానాశ్రయాలు, ఇతర సముదాయాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ క్షిపణుల దాడి చేస్తున్నది. ఈ క్రమంలో దుబాయ్‌లోని ఎయిర్‌పోర్టుల్ని మూసివేశారు. ఫలితంగా విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే తన బంధువులను పరామర్శించేందుకు వెళ్లిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడే చిక్కుకుపోయారు. తన కుటుంబసభ్యుల్లో ఒకరికి అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఐదు రోజుల క్రితం తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌కు వెళ్లారు. ఇంతలోనే దుబాయ్‌పై ఇరాన్ దాడులు చేస్తుండటంతో అక్కడి ప్రభుత్వం అన్ని విమానాలను రద్దుచేసింది. దీంతో దుబాయ్‌లో సురక్షితంగానే ఉన్నప్పటికీ, ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ ఇచ్చేంత వరకు ఇండియాకు తిరిగిరాలేని పరిస్థితి నెలకొంది.


# రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యం



**వికారాబాద్, మార్చి 02:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఈఏపీసెట్

### దరఖాస్తుల గడువు పొడిగింపు




**అమరావతి :** ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులు సమర్పించేందుకు గడువును పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్ మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్యరుసుము లేకుండా ఆన్‌లైన్ లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2 వేలతో మార్చి 25, రూ.4 వేలతో మార్చి 30, రూ.10 వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు ఏప్రిల్ 4-6 వరకు అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని తెలిపారు.

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయంపై

# ఇరాన్ దాడి



**ఇరాన్ :** ఇజ్రాయెల్- అమెరికా కలిసి ఇరాన్ పై దాడులు చేయడంతో పశ్చిమాసి యాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. దీంతో ఇరాన్ ప్రతికార దాడులకు దిగింది. ఇజ్రాయెల్?తో పాటు అమెరికా స్థావరాలు ఉన్న దేశాలపై దాడులు చేస్తోంది. సోమవారం పశ్చియాసియాలో దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ గూఢచర్య విభాగం అధిపతి జలాల్ పోర్ హుస్సేన్ మృతిఇరాన్ నిఘా మంత్రిత్వశాఖలో ఇద్దరు సీనియర్ అధికారులు మృతిఇద్దరు సీనియర్ అధికారులను చంపినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు ట్వీట్ ఇరాన్ నిఘా శాఖ సహాయ మంత్రి సయ్యద్ యాహ్యా హమీద్ మృతి ఇరాన్ గూఢచర్య విభాగం అధిపతి జలాల్ పోర్ హుస్సేన్ మృతి ఇరాన్ గూఢచర్య విభాగం అధిపతి జలాల్ పోర్ హుస్సేన్ మృతి ఇరాన్ నిఘా మంత్రిత్వశాఖలో ఇద్దరు సీనియర్ అధికారులు మృతి ఇద్దరు సీనియర్ అధికారులను చంపినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు ట్వీట్ఇరాన్ నిఘా శాఖ సహాయ మంత్రి సయ్యద్ యాహ్యా హమీద్ మృతి ఇరాన్ గూఢచర్య విభాగం అధిపతి జలాల్ పోర్ హుస్సేన్ మృతి ఇరాన్‌లో ఇప్పటి వరకు 555 మంది మృతిఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులుకనీసం 555 మంది మరణించినట్లు ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ వెల్లడి ఈ యుద్ధంలో ఇప్పటివరకు 131 నగరాలపై దాడులు జరిగాయని పేర్కొన్న సంస్థఅమెరికా--ఇజ్రాయెల్ సైన్యం తమ దేశంలోని నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని ఇరాన్ ఆరోపించింది. నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై బాంబు దాడులు జరిగాయని చెప్పింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి అణు పర్యవేక్షణ సంస్థకు ఇరాన్ రాయబారి ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇప్పటివరకు లభించలేదని తెలిపింది. సౌదీ చమురు సంస్థపై ఇరాన్ డ్రోన్ దాడిసౌదీకి చెందిన చమురు సంస్థ అరామ్‌కోపై ఇరాన్ ఇరాన్ డ్రోన్ల దాడి భగ్నం చేశామన్న సౌదీ అరేబియాడ్రోన్ల శకలాలు కిందపడి మంటలు చెలరేగాయని సౌదీ అరేబియా వెల్లడి ఈ ఉదయం రాస్ తనురా రిఫైనరీపై డ్రోన్లతో దాడికి యత్నించి ఇరాన్‌రెండు డ్రోన్లను మధ్యలోనే అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడిడ్రోన్లను అడ్డుకునే ఆపరేషన్‌లో కిందపడిన శకలాల కారణంగా స్వల్పస్థాయిలో మంటలు ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదని సౌదీ అరేబియా రక్షణ శాఖ వెల్లడిడ్రోన్? దాడి తర్వాత రాస్ తనురా రిఫైనరీని తాత్కాలికంగా మూసివేసినట్లు సౌదీ వెల్లడి.

# పేదల ఇళ్లు కూల్చడం దుర్మార్గం

## రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హైడ్రా కూల్చివేతలు ఇంకా బఫర్ జోన్ నిబంధనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం (మార్చి 1) హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గాంధీ విగ్రహం ఏర్పాటు పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం అత్యంత అమానుషమని మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ , బఫర్ జోన్ సాకుతో సామా న్యుల పొట్ట కొట్టవద్దని, ఒకవేళ పేదల ఇళ్ల జోలికి వస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చ రించారు. వివక్షపూరిత నిర్ణయాలు.. విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనకూల్చివేతల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. “పాతబస్తీలో ఒవైసీకి చెందిన కాలేజీని కూల్చడానికి పరీక్షలు అడ్డువచ్చాయని చెబుతున్న ప్రభుత్వం, ఖమ్మంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరిస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదు?” అని ఆయన ప్రశ్నించారు. ఒకరి కళ్లలో ఆనందం కోసం మరొకరి జీవితాలను నాశనం చేయడం సరికాదని హితవు పలికారు. బాన్సువాడలో హిందువులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం.. రాహుల్ గాంధీపై విమర్శలు తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పటికే అంతర్గత పోరు మొదలైందని, మంత్రుల మధ్య సఖ్యత లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. “రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నది కేవలం మూటల (నిధుల) కోసమే తప్ప ప్రజల కోసం కాదు” అని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు తమ పద్ధతి , బీజేపీ తలుచుకుంటే వారు బయట తిరగలేని పరిస్థితి వస్తుందని ఘాటుగా హెచ్చరి ంచారు. హిందువులంతా ఏకం కావాలిహిందూ సమాజానికి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని బండి సంజయ్ పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూల్చే ధైర్యం ఉం టే, ముందుగా చెరువులను ఆక్రమించిన బడా బాబుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివే యాలని డిమా ండ్ చేశారు. సామాన్యులకు అన్యాయం జరిగితే బీజేపీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## తెలంగాణను నిలువు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్

# నాయకులారా ఖబడ్దార్



**హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మాం మే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూ డదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు.

## మోదీ అధ్యక్షతన సీసీఎస్ సమావేశం

### పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై చర్చ



**న్యూ ఢిల్లీ :** పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులపై భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ-జజూ చర్చించింది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరిలో రెండు రోజుల పర్యటన తర్వాత రాత్రి తొమ్మిదిన్నర గంటలకు దిల్లీ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి తర్వాత పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను ఈ భేటీలో సమీక్షించారు. జజూ సభ్యులు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శులుౖాఖ మిశ్రా, శక్తికాంతదాస్, జణూ అనిల్ చౌహాన్, కేబినెట్ కార్యదర్శి సోమనాథన్, విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్త్రీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, భారత్‌పై వాటి ప్రభావాన్ని ఉన్నతాధికారులు ఈ భేటీలో వివరించినట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలోని భారతీయుల భద్రత, దుబాయ్, దోహా, ఆ ప్రాంతంలోని ఇతర విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన వారితోపాటు పరిస్థితులు మరింత విషమిస్తే ఎలా వ్యవహరించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు.

# రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ.



**సంగారెడ్డి, మార్చ్ 02,మన మహతి న్యూస్ :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఎల్సీ-ఎంఎస్ పద్ధతి కోసం వ్యూహాత్మక విధానాలు ~ాఎణ, గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఫార్మాస్యూటికల్స్ లో NDSRIల అభివృద్ధి' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఆధునిక ఔషధ తయారీలో కీలకమైన భద్రతా సమస్య అయిన నైట్రోసమైన్ ఔషధ పదార్థ సంబంధిత మలినాలను (NDSRIలు) గుర్తించడం, నియంత్రించడంపై డాక్టర్ శ్రీనివాస్ పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. సిప్రోఫ్లోక్సాసిన్, మోక్సిఫ్లోక్సాసిన్ వంటి యాంటీబయాటిక్స్, అసెక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధాలు, ఆల్ఫా-1 బ్లాకర్ టామ్సులోసిన్ వంటి కీలకమైన ఔషధ తరగతులలో NDSRIలను లెక్కించడానికి వీలుగా అత్యంత సున్నితమైన ఖ్రూజ-వీజ/మీా పద్ధతులను ఈ అధ్యయనంలో అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఇవి సురక్షితమైన మందులని, నియంత్రణకు ఉపకరిస్తాయన్నారు.డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన పరిశోధనలకు గీతం నిబద్ధతను ఈ విజయం ప్రతిబింబిస్తోందని తెలిపారు.

# సీఎం కప్--2025లో మెరిసిన సంగారెడ్డి ఈతగాళ్లు.

**- రెహమాన్ -- ఉజైర్‌కు రజత, కాంస్య పతకాలు**

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం.**




**సంగారెడ్డి, మార్చి 2, మన మహతి న్యూస్ :** రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో సంగారెడ్డి జిల్లా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశిష్ట విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెండవ ఎడిషన్ సీఎం కప్--2025 స్విమ్మింగ్ పోటీలలో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్, ఉజైర్ పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకా శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ముహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్ధిఖ్ గ్రూప్--2 విభాగంలో 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే కరుణ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ఉజైర్ గ్రూప్--3 విభాగంలో బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో రజత పతకం, ఫ్లై ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ద్విగుణ విజయాన్ని నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విజేతలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడం సీఎం కప్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ, క్రమబద్ధమైన సాధనతో ముందుముందు జాతీయ స్థాయిలోనూ రాణించాలని సూచించారు. కఠినమైన పోటీ వాతావరణంలో శ్రద్ధ, పట్టుదలతో పోటీపడి ఈ విజయాలను అందుకోవడం అభినందనీయమని అన్నారు. జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్ శేషు కుమార్ కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇతర జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు.

# సంప్రదాయబద్ధంగా, సురక్షితంగా హోలీ జరుపుకోండి - - సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్



**సంగారెడ్డి, మార్చ్ 02,మన మహతి న్యూస్ :** హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు. వాహనాలపై లేదా ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. బైకులు, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.యువత అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739కు సమాచారం అందించాలని కోరారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల్లో స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకల~ాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాల ని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా పోలీసు శాఖ తరపున సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మక్తల్ లో గోవు మృతి తెలుసుకొని అంతక్రియలు. జరిపిన. బజరంగ్ దళ్ కార్యకర్తలు.





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.స్థానిక మక్తల్ పట్టణంలో గోవు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బజరంగ్ దళ్ కార్యకర్తలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చికిత్స చేయించడం జరిగింది సాయంత్రకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోవు మృతి చెందడం జరిగింది మున్సిపల్ సిబ్బందితో బజరంగ్దళ్ కార్యకర్తలు తీసుకెళ్లి అంతక్రియలు పూర్తి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రఖండ సాహ సంయోజక్ మూర్తి,ప్రఖండ గోరక్ష సంయోజక్ అనిల్, అక్షయ్,నాగరాజు,నవీన్,వెంకు, రాము, శివ,చెన్నకేశవులు బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమం.

**- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**

**- సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు.**

**- ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**








**సంగారెడ్డి, మార్చ్ 02,మన మహతి న్యూస్ :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# హోలీ పండుగను సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** హోలీ పండుగను సాంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటి ష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రధాన పట్టణంలోని కూడళ్ళలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరికైనా బలవంతంగా రంగులు చల్లకూడదని సూచించారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం.కట్టుబడి ఉంది మంత్రి వాకిటి శ్రీహరి.




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.** క్రీడాకారులకు ఆర్థిక సాయం, ఇతర ప్రోత్సాహకాలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షసమీక్షలో పాల్గొన్న ఎండీ సోనీ బాలాదేవి, ఇతర అధికారులువివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది మంత్రి వాకిటి శ్రీహరిక్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 2026-2027 బడ్జెట్ లో క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఇతర వసతులపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకు వచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ఆటల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. అందులో భాగంగా క్రీడా శాఖకు 2026-2026 బడ్జెట్ లో అధిక నిధుల కేటాయింపుతో పాటు, క్రీడాకారులకు ఆర్థిక సహాయంపై అధికారులతో చర్చించారు.ఒలంపిక్, పారా ఒలంపిక్, అంతర్జాతీయ, జాతీయ ఆటల పోటీల్లో పతకాలు సాధిందించిన వారికి ఆర్థిక సహాయం అందించేలా బడ్జెట్ లో కేటాయింపులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఆటల్లో ప్రతిభ కనబరుస్తున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సహంతోనే విద్యార్థి, యువకులు క్రీడల్లో రాణిస్తారని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. క్రీడాకారులకు ఇచ్చే పారితోషికాలపై విధివిధానాలు రూపొందించాలని, వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టి ఎస్ యు టి ఎఫ్ కమిటి




**మన మహతి న్యూస్ పాల్వంచ** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ గా వచ్చినందున స్వాగతం తెలియజేస్తూ విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ కు పూల బోకేతో స్వాగతం పలికి, నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్కే పాషా, పాల్వంచ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు జి హరి సింగ్, సోషల్ మీడియా సభ్యులు భీమంగిలాల్, పాల్వంచ మండల ఉపాధ్యక్షులు ఏ విజయభాస్కర్, సీనియర్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మన మహతి న్యూస్

మంగళవారం, మార్చి 03, 2026

manamahatinews.com

# నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పన కు కసరత్తు.

**- ఇప్పటి కే సేకరించిన భూముల్లో రోడ్లు, ఇతరత్ర వసతులు కల్పించేలా ప్రణాళికలు.**
**- నిమ్జ్ , రెవెన్యూ, సర్వే, టీజిఐఐసి అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశం.**
**- సమీక్ష లో పాల్గొన్న జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పాండు**





**సంగారెడ్డి, మార్చ్ 02,మన మహతి న్యూస్ :** నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటం తో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి , తాహిల్దార్ లు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వామిత్ర చౌహాన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్‌ను ప్రకృతి ప్రేమికుడు విశ్వా మిత్ర చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో పర్యావరణ పరి రక్షణ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని విశ్వామిత్ర చౌహాన్ తెలిపారు. కలెక్టర్ అంకిత్ జిల్లాలో అభివృద్ధి పనులతో పాటు ప్రకృతి సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ సంఘాల నాయకులు అశోక్ చౌహాన్ పాల్గొన్నారు.

# నాగారంలో ఐలెవల్ కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు ఘనం

**- చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతం -**
**ముఖ్య అతిథుల ప్రశంసలు**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, మార్చి 2:** స్థానిక నాగారం ప్రాంతంలోని ప్రముఖ ప్రీ-స్కూల్ 'ఐ లెవెల్ కిడ్స్' 3వ వార్షికోత్సవ వేడుకలు శ్రీకృష్ణ కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల కేరింతలు, రంగురంగుల విద్యుత్ దీపాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ వేడుకలు మిన్నంటాయి. ముఖ్య అతిథుల ప్రసంగంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌకుట్ల చంద్రారెడ్డి, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బండారి మల్లేష్ యాదవ్, మరియు డాక్టర్ దీప్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారుల ప్రతిభను వెలికితీయడంలో ఐలెవల్ కిడ్స్ అద్భుతమైన కృషి చేస్తోందని అభినందించారు. ముఖ్యంగా ప్రతి చిన్నారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పౌష్టికాహారం కోసం 'మిడ్ మార్నింగ్ స్నాక్స్' అందించడం పాఠశాల ప్రత్యేకత అని వారు కొనియాడారు. ఇక్కడి విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణతో కూడిన నిర్వహణ ఆదర్శనీయమని ప్రశంసించారు. విస్తరణే లక్ష్యం: సిఎండి ఎస్. సౌజన్యఐ లెవెల్ కిడ్స్ నాగారం సిఎండి శ్రీమతి ఎస్. సౌజన్య మాట్లాడుతూ.. సంస్థ ప్రారంభమైన మూడేళ్ల కాలంలోనే విశేషమైన అభివృద్ధిని సాధించిందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొన్నామని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఫ్రాంచైజీలను విస్తరించే ప్రణాళికలను ప్రకటిస్తూ, విద్యారంగంలో ఆసక్తి ఉన్న వ్యాపారవేత్తలు ఐలెవల్ కిడ్స్ కుటుంబంలో చేరాలని ఆమె ఆహ్వానించారు. సందడిగా వేడుకలువార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ వేడుక ఇంతటి ఘన విజయం సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరంగల్ జిల్లా సంగెం మండలం లో పెద్ద తండా గ్రామ సర్పంచ్ డఉపసర్పంచ్ గుగులోత్ వినోద రవీందర్ నాయక్ లను షాల్వతోసన్మానించారు సంగెం మండల ఎంఆర్ఓ తహసీల్దార్ రాజ్ కుమార్





**వరంగల్ జిల్లా మార్చి 2 మహతి న్యూస్** వరంగల్ జిల్లా సంగం మండలంలో తో పెద్ద తండా సర్పంచ్ ఉప సర్పంచ్ తహసిల్దార్ రాజ్ కుమార్ తో రవీందర్ నాయక్ చేర్పించారు లోహిత గ్రామ పంచాయతీ నుండి ఏర్పాటు చేసిన పెద్ద తండ గ్రామ పంచాయతీ పరది సరిహద్దులు ఏర్పాటు చేయలేదు వాటిని గుర్తించాలని కోరారు .అందులో భాగగా ఎంపీడీఓ ని సర్పంచ్ డఉపసర్పంచ్ మర్యాదపూర్వకంగా షాల్వతో సన్మానించారు, ఈ సందర్భంగా. ఈ సమావేశంలో గ్రామంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యక్రమాలపై సాను కూలంగా చర్చ జరిగింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను అధికారులు ఆసక్తిగా తెలు సుకొని, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ మాట్లాడుతు..గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# క్రీడలతో క్రమశిక్షణకు చిరునామా ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్ 2**నేటి సమాజంలో పిల్లలు మొబైల్, టీవీ, డిజిటల్ ప్రపంచానికి పరిమితమవుతున్న ఈ తరుణంలో, క్రీడల ద్వారా శారీరక-మానసిక వికాసాన్ని సాధిస్తున్న సంస్థగా ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తోంది.

ఈ అకాడమీకి చెందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని వరుసగా 7--8 సార్లు బంగారు, వెండి పతకాలు సాధించడం కేవలం వ్యక్తిగత విజయంగా కాకుండా, ప్రాంతీయ క్రీడా సంస్కృతికి గర్వకారణంగా నిలుస్తోంది. విజయాల వెనుక క్రమశిక్షణ, కఠిన సాధన

కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో విజయం సాధించాలంటే కేవలం శారీరక బలం సరిపోదు. నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మానసిక స్థైర్యం అత్యంత అవసరం.

ఈ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో అకాడమీ ఫౌండర్ ఢ డైరెక్టర్ మాస్టర్ కే. సాయికిరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులతో సంబధం లేకుండా పిల్లలకు ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తూ, వారిని జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారు. ఇదే కారణంగా ఆయనను స్థానికులు "మట్టిలో మాణిక్యం"గా అభివర్ణిస్తున్నారు.

ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే కీలకం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మౌలాలి హౌసింగ్ బోర్డ్ మీర్పేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చారి మాట్లాడుతూ, "ఆడపిల్లలు ఆత్మరక్షణ నేర్చుకోవాల్సిన అవసరం ఇప్పటి సమాజంలో అత్యంత కీలకం. కరాటే వారికి భద్రతతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా ఇస్తుంది"అని పేర్కొన్నారు. ఇది కేవలం క్రీడగా కాకుండా, మహిళా భద్రతకు ఒక సామాజిక సాధనంగా మారుతోందని తెలిపారు. సీనియర్ల ప్రోత్సాహం -- ఆరోగ్యకరమైన క్రీడా సంస్కృతిసీనియర్ విద్యార్థులు ఎం. సూర్య హర్ష, ఎం. లక్ష్మీ మనోజ్ఞ, జి. శృనల్ గౌడ్, డి. రాజీవ్ లుతమ కంటే చిన్నవారిని ప్రోత్సహిస్తూ కేక్ కటింగ్ చేయడం ద్వారా,అకాడమీలో పోటీ కంటే ప్రోత్సాహం ప్రధానమనే సంస్కృతి నెలకొని ఉందని స్పష్టమైంది. పతకాల ప్రాధాన్యం -- వ్యక్తిగత విజయం కాదుఈ కార్యక్రమంలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులుకేవలం తమ పేరుకే కాకుండా -- తమ కుటుంబాల కుతమ ప్రాంతానికి తమ అకాడమీకి గౌరవం తీసుకొచ్చారు. వీరి విజయం ఇతర పిల్లలకు "మనమూ సాధించగలం" అనే ప్రేరణగా నిలుస్తోంది. సమగ్ర అభివృద్ధికి క్రీడలు అవసరం మాస్టర్ కే. సాయికిరణ్ గారు, అసోసియేషన్ పెద్దలు, తల్లిదండ్రులు ఒకే మాటగా చెబుతున్న అంశం --
"చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వం వికసిస్తుంది."అందుకే ఎస్ఎస్కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఈరోజు కేవలం కరాటే శిక్షణ కేంద్రంగా కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదికగా మారింది..

# పత్తిపల్లిలో శ్రీ శ్రీ శ్రీ సథ్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు.



**ములుగు జిల్లా మార్చి1 న్యూస్** ములుగు జిల్లా పత్తిపల్లి గ్రామంలో గోర్ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సథ్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను సేవాలాల్ ప్రాంగణంలో సేవాలాల్ గోరుమాటి మళావ్ ఆధ్వర్యంలో పూజారి బాల బ్రహ్మచారి కిషన్ మహారాజ్ చేతుల మీదుగా ఘనంగా భోగ్ భండారో నిర్వహించారు సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో నడుచుకుంటూ యాస, భాష, పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను, కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామాల్లో సైతం సేవలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు. త్వరలోనే గ్రామస్తులందరూ కలిసి మందిరాన్ని నిర్మించుకోవాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ ఎంపిటిసి మహేష్ గ్రామ బంజారా వార్డు మెంబర్లు, బంజారా పెద్దలు, సోదరులు, సోదరీమణులు సేవాలాల్ గోర్ మాటి మళావ్ సభ్యులు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు..



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.అస్మిత ఖే లో ఇండియా రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ లీగ్ పోటీలు, సౌత్ జోన్ ఖే లో ఇండియా సైకిలింగ్ కోఆర్డినేటర్, ఇండియా సైకిలింగ్ కోచ్ లు డాక్టర్ మాక్స్వెల్, ఎం కె. పాషా, శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన , రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి బాలికలు, మహిళలు 58 మంది పాల్గొని, మహిళల 15 కిలోమీటర్ల సైకిలింగ్ పోటీలలో నారీ శక్తిని ప్రదర్శించి పేదింటి సి. బోయ రాధమ్మ నర్వ.వెండి పతకం, తండ్రి లేని పేదేంటి దళిత బిడ్డ టి. అనూష కాంస్య పథకం, అలాగే 18 సంవత్సరాలలోపు బాలికల 10 కి.మీ పోటీలలో నల్లమల గిరిజన బాలిక నేతావత సంజన నర్వ గురుకుల 4 వ స్థానం సాధించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా, ఇండియా సైకిలింగ్ కోచ్ డాక్టర్ మాక్స్వెల్, డాక్టర్ పాషా ద్వారా ప్రశంసా పత్రము, మెడల్ అందుకున్నట్లు కోచ్ బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. అలాగే 16 సంవత్సరాల లోపు 5 కిలోమీటర్ల బాలికల సైకిలింగ్ పోటీలలో 5 నుండి 19వ స్థానం వరకు వరుసగా వి. తేజశ్రీ ,ఎం. హారిక,జి. కావేరి ,జె .శివాని నర్వ గురుకుల కే .త్రివేణి ముడుమల్ కే. సిరి ప్రార్థన ఆత్మకూర్ ఏ. మమత, కే. నందిని, బి .శ్రీ మహాలక్ష్మి, కె. దీక్షిత, కె .అశ్విని శ్రీ గీతం మక్తల్.డి. భవాని, టీ .సౌజన్య, సి.దుర్గా, ఆర్. అశ్విని, కే .అర్చన.జడ్.పి.హెచ్.ఎస్ నర్వ) కే .శివలక్ష్మి, వి. చందన.నేరేడుగాం.వి. మేఘన. ఘనపూర్.3 కిలోమీటర్ల కిడ్స్ విభాగంలో కె .వేద విశిష్ట 4వ స్థానం ఆత్మకూర్.అక్షయ 5వ స్థానం శ్రీ గీతం స్కూల్ మక్తల్ బాలికలు ప్రశంసా పత్రాలు పొందినట్లు బి.గోపాలం తెలిపారు. అస్మిత ఖే లో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో 58 మంది బాలికలు నారాయణపేట జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నందుకు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలమును ఇండియా కోచ్ డాక్టర్ మాక్స్వెల్ పొగుడుతూ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి. శిల్ప, పీడీలు మీనా కుమారి, అవంతి, చంద్రకళ పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందిన మహిళలను ,బాలికలను తాన్ సింగ్, బి .గోపాలం, పాఠశాలల పిడీలు డాక్టర్ రజిని, స్వరూప, శ్రీవాణి, అభినందించారు.

# నెమలి వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న- ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధకు

- ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నేతలు!



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి. 3** గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటానికి వచ్చిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధకు గంపలగూడెంలో ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నేతలు ఈ సందర్భంగా వేణుగోపాల స్వామిని దర్శించుకున్న అనురాధ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,మండల, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కోమిర గ్రామ సభలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి. 3** గంపలగూడెం మండలం,పెద కొమిర గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 21.8 లక్షల పట్టదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది అని అలానే తిరువూరు నియోజకవర్గంలో 9677 పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలియజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో రైతు భూ హక్కు పత్రాల మీద పార్టీ రంగులు, నాయకులు ఫోటోలు కనిపించేవని ప్రభుత్వ పథకమైనప్పటికీ ప్రచారం మాత్రం వైస్సార్సీపీ పార్టీకి చెందినటువంటిదిగా ఉండేది అని తెలియజేసిన శాసనసభ్యులు.పట్టాదారు పాస్ పుస్తకం అనేది ప్రచారం కోసం కాదు రైతు హక్కును చూపించే చట్టబద్ధమైనటువంటి పత్రం అందుకే పార్టీ రంగులు, నాయకులు ఫోటోలు తొలగించి ప్రభుత్వ అధికార రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలియజేసిన శాసనసభ్యులుపట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులుంటే రైతులు ఇబ్బంది పడవద్దని అధికారులే ఇంటికి వచ్చి సరిచేస్తారని,భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వేగంగా భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేసిన శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల రెవిన్యూ అధికారులు, గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మండల స్థాయి సాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2.0 విజయవంతం



**మన మహతి న్యూస్ చంద్రుగొండ** చంద్రుగొండ మండలంలో ఈరోజు సాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా 2.0 విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, ముఖ్యంగా కథా వక్తృత్వం (స్టోరీ టెల్లింగ్) విభాగంలో ప్రతిభను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ బాలమేళా నిర్వహించబడింది.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సూరయ్య మాట్లాడుతూ, బాలమేళా ద్వారా విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తోందని తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు అక్కడ కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి చేరాలని రేపల్లెవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రామచందర్ ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో ప్రతిరోజూ పాఠశాలకు హాజరై అన్ని విషయాల్లో నైపుణ్యం సాధించాలని చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ ఎం ఉప్పల్ రెడ్డి సూచించారు.రాతపరీక్ష విభాగంలో ప్రతి తరగతి నుంచి ఒక్కో విద్యార్థిని ఎంపిక చేయగా, కథా వక్తృత్వ విభాగంలో కూడా ప్రతి తరగతి నుంచి ఒక్కో విద్యార్థిని ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులు,ప్రశంసా పత్రాలు ఎంఈఓ సూరయ్య చేతుల మీదుగా అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపించారు.ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ కాంప్లెక్స్ హెచ్ ఎం రామచందర్,చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ ఎం ఉప్పల్ రెడ్డి,రేపల్లెవాడ అసిస్టెంట్ సెక్రటరీ అజ్మీర రమేష్, చంద్రుగొండ కాంప్లెక్స్ సెక్రటరీ శ్రీరాములు,పోగులగూడెం కాంగ్రెస్ సెక్రటరీ వి.రామకృష్ణ, మండల ఆర్పీలు భానోత్ వీరన్న,భూక్య చందులాల్, కిరణ్ కుమార్,వెంకటేశ్వర్లు, భూక్య రవి,ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో అర్ధరాత్రి 'భూ' దందా.. 200 మంది రౌడీలతో వచ్చి ప్రహరీ కూల్చివేత!

- బాధితులను బెదిరించి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన దుండగులు
- ప్రాణభయంతో వణికిపోతున్న పట్టాదారులు.. న్యాయం చేయాలని వేడుకోలు



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ చీర్యాల, మార్చి 02:** కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని చేర్యాల గ్రామంలో భూ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సర్వే నంబర్ 156లోని తమ పట్టా భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు అర్ధరాత్రి వేళ కొందరు వ్యక్తులు వందలాది మంది రౌడీలతో వచ్చి వీరంగం సృష్టించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే..**

చేర్యాల గ్రామానికి చెందిన పల్లె అరుణ్ కుమార్, రమేష్, కోల ఆంజనేయులు, కోల పెంటయ్య, కోల సురేష్‌లకు సర్వే నంబర్ 156లో పూర్వీకుల నుంచి వస్తున్న పట్టా భూమి ఉంది. తమ తాతల కాలం నుండి కష్టపడి కొనుగోలు చేసిన ఈ భూమిపై పహానీలు, పాస్ బుక్కులు ఉన్నాయని, కరెంటు బిల్లులు, సొసైటీ లోన్లు కూడా తమ పేరుపైనే ఉన్నాయని బాధితులు తెలిపారు. గతంలో ఇబ్బందులు తలెత్తినప్పుడు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఈ భూమి బాధితులదేనని నిర్ధారించినట్లు వారు పేర్కొన్నారు.

**అర్ధరాత్రి వేళ రౌడీల స్వైరవిహారం:**

ఆదివారం రాత్రి పల్లె భద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు సుమారు 200 మంది రౌడీ మూకలతో కలిసి భూమిపైకి వచ్చారని బాధితులు ఆరోపించారు. అక్కడ ఉన్న ప్రహరీ గోడను జేసీబీలతో



కూల్చివేసి, సాక్ష్యాలు దొరకకుండా సీసీ కెమెరాలను తగలబెట్టి ధ్వంసం చేశారని తెలిపారు. అంతేకాకుండా, అక్కడే ఉన్న కంటైనర్‌ను తొలగించి, రాత్రికి రాత్రే వారి కంటైనర్‌ను ఏర్పాటు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**వాచ్‌మెన్ అదృశ్యం.. మహిళలపై అసభ్య ప్రవర్తన:**

దుండగులు అక్కడి వాచ్‌మెన్‌ను బెదిరించి ఎక్కడికో పంపించేశారని, ప్రస్తుతం అతని ఆచూకీ తెలియక ప్రాణభయంతో ఉన్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. అడ్డువచ్చిన మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తూ, చంపేస్తామని బెదిరించారని వారు వాపోయారు. తమ భూమికి అన్ని రకాల చట్టపరమైన ఆధారాలు ఉన్నప్పటికీ, రౌడీ బలంతో ఇలాంటి అరాచకాలకు పాల్పడటం దారుణమని వారు మండిపడ్డారు.



**పోలీసులు జోక్యం చేసుకోవాలి:**

గతంలోనే కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, మళ్లీ ఇలాంటి ఘటన జరగడంపై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని, భూ కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టాదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఢిల్లీ బంజారా స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమంలో

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్,
- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా అధ్యక్షులు రాములు నాయక్ పాల్గొన్నారు.

**ఢిల్లీ మార్చి 2 న్యూస్** ఢిల్లీ బంజారా స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ అంత్యంత పూజనీయులు సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు బంచార గిరిజన జాతుల ఆరాధ్య దైవమైన సంక్షేవాలాల్ మహారాజ్ నేటి యువతకు ఆదర్శప్రాయ వ్యక్తిత్వమని కొనియాడారు ప్రతి కుల వర్గ పరిస్థితుల్లోనూ సమాజ హితాన్ని పనిచేసిన మహానీయుడుగా అయినను అభి వర్ణించారు సమాజంలో సమానత్వం న్యాయం సేవా భావం వంటి విలువలను సేవాలాల్ మహారాజ్ ప్రతిపాదించారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు అలాగే బంజారా లిపి చరిత్రలను ఆచరణలో తీసుకురావాల్సిన అవసరాన్ని అయినా



ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో రాములు నాయక్ సంజీవ్ నాయక్ వివిధ కులాల సంఘ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది



# ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

- కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

**పాల్వంచ మండలం** కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు హృదయపూర్వకంగా వీడ్కోలు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ మరియు కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రత్యేక అధికారి టి. మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు యన్. చందు మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని విద్యార్థులను ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ సపావత్ బాలు,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పి.వెంకటేశ్వర్లు, బి.శంకర్, పి.స్వరూప రాణి, పిడి బాలసుబ్రమణ్యం, ఇ.పద్మావతమ్మ,ఇంగ్లీష్ బాలు,డి.సతీష్



కుమార్, భగవాన్ దాస్,కోటేశ్వరం ావు,విజయమ్మ, కృష్ణ, సుక్య,అంజయ్య, రవి,శశిగ్నత,వెంకన్న,భాస్కర్, శ్రీవిద్యా, కోచ్ లు వాసు ప్రసాద్, సంజిత్ మండల్ మరియు విద్యార్థులు, హాస్టల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవిపల్లి మండలం సూపరింటెండెంట్ కు ఘనంగా పదవి విరమణ సన్మానం

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

దీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందించిన అంకుబాబు పదవి విరమణ పొందిన సందర్భంగా గౌరవ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రేగళ్ళ పెద్దతండా గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా హాజరై అంకుబాబు కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ, అంకుబాబు తమ సేవా కాలమంతా కర్తవ్యనిబద్ధత, నిష్పాక్షికత మరియు నిజాయితీతో విధులు నిర్వహించి మండల పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, కార్యాలయ వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహించడం వంటి అంశాల్లో ఆయన చూపిన ప్రతిభ



ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంకుబాబు గారి సేవలు మండల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని, ఆయన పని తీరు యువ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ గట్టుమల్ల సర్పంచ్ బట్టు కనకరాజు దూదియా తండా సర్పంచ్ బానోత్ రమేష్, హర్యతండా సర్పంచ్ బుజ్జి బాలాజీ బాబుజి తండా సర్పంచ్ హథీరాం గ మండల సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు జాటోత్ రవికుమార్ పాల్గొని అంకుబాబు గారిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం హర్షోల్లాస వాతావరణంలో ముగిసింది.

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపు కలెక్టరు (153) దరఖాస్తులు స్వీకరించారు...







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి మార్చి 2 :-** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపు కలెక్టరు (153) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (53) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై

# హైకోర్టులో విచారణ

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కేసీఆర్, హరీశ్?రావు, ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణచేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తుండగా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గతంలో కేసీఆర్ హరీశ్‌రావులు ఇచ్చిన పిటిషన్‌లో పేర్కొన్నారు. నివేదిక కాపీని అందజేయకుండా ప్రభుత్వం మీడియా ప్రచురణలకు ఇవ్వడంలో దురుద్దేశపూరితం, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని





ఆరోపించారు. కాళేశ్వరం లోపాలకు నేను ఏ విధంగా బాధ్యుడినో చెప్పాలి : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైనటువంటి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో డిజైనింగ్ లోపాలు, ప్రణాళిక సహా అన్నింటికీ సీఎంగా తానే బాధ్యుడినంటూ జస్టిస్ ఘోష్ కమిషన్ ఏవిధంగా నిర్ణయించిందో చెప్పాల్సినటువంటి అవసరం ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల హైకోర్టుకు నివేదించారు. ప్రభుత్వం అందించినటువంటి రికార్డుల ఆధారం గా నిర్ణయించడమనేది సరికాదని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారా లను సమర్పించి వివరణ తీసుకున్నాక మాత్రమే ఓ నిర్ధారణకు రావాల్సి ఉంటుందన్నారు. అయితే కమిషన్ ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిందని హైకోర్టుకు నివేదించారు. సాక్షిగా పిలిచి దోషిగా అభియోగాలు మోపారని కేసీఆర్ తన పిటిషన్‌లో తెలిపారు. తన ప్రతిష్ఠ దెబ్బతీసేలా నిర్ధరణ ఉన్నప్పుడు, అందుకు గల ప్రాతిపదికను సెక్షన్ 8 బీ, సీ ప్రకారం నోటీసు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. పిటిషనర్‌కు వ్యతిరేకంగా అభియోగాలు మోపిన వారి వివరాలు చెప్పలేదన్న కేసీఆర్, వాంగ్మూలం ఇచ్చిన వారిని ప్రశ్నించే అవకాశం ఇవ్వలేదన్నారు.

## రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన వేళ.. కల్వకుంట్ల కవిత ట్వీట్

**వికారాబాద్ :** వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగించేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ .. ఇవాళ తెలంగాణకు వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో హాజరయ్యారు. అయితే రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చిన వేళ.. తెలంగాణ జాగృతి చీఫ్ కవిత.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు సంధించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై రాహుల్ గాంధీని కవిత నిలదీశారు.


ఈ సందర్భంగా ట్వీట్ చేసిన కవిత.. 'రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మీరు హామీ ఇచ్చి రెండున్నరేళ్లు అయ్యింది. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కోసం తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీ గారు మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా. మీ పార్టీ గద్దెనెక్కడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలు, ఆకాంక్షలను



చిదిమేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని అడిగితే పోలీసులతో అణచి వేస్తున్నారు. యూత్ డిక్లరేషన్ బోగస్‌గా మారింది.. జాబ్ క్యాలెం డర్ పత్తా లేదు.. కాంగ్రెస్ అంటేనే మోసం.. వంచన అనే మా టను నిలబెట్టుకున్నారు. రాహుల్ జీ ఇది పోరాటాల పురిటిగడ్డ.. మీ హామీని నిలబెట్టుకోండి.. 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని అమలు చేయించండి' అని పేర్కొన్నారు. ఇక పీఏసీ సమావేశంలో రాహుల్ గాంధీతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు.. పార్టీ చేపట్టే కార్యక్రమాల నిర్వహణ సహా అనేక అంశాలపై హస్తం పార్టీ నేతలతో రాహుల్ గాంధీ చర్చలు జరిపారు. గత 9 రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ట్రైనింగ్ శిబిరం కొనసాగుతోంది. ఇవాళ జరిగే ముగింపు సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, నేతలకు రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేయనున్నారు.

## బీవీఆర్ఐటీలో ఇంటర్వ్యూలు.. విద్యా పర్యటనలో పాల్గొన్న విద్యార్థులు

**నర్సాపూర్, మార్చి2:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో సోమవారం బాజా సే ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎం బాజా సే ఇండియా– 2026 పోటీలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 3 వరకు బీవీఆర్ఐటీ కళాశాలలో నాలుగు రోజుల పాటు విజయవంతం గా జరిగాయి. ఐదవ రోజు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన హెచ్ ఆర్ మీట్ కార్యక్రమం సోమవారం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలతో విద్యార్థుల అనుసంధానం మరింత బలపడింది. దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లతో నేరుగా మమేకమయ్యేందుకు ప్రముఖ సంస్థలైన జేకే టయర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టీవీఎస్ మోటర్ కంపెనీ, వర్రోక్ నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ




ప్రక్రియలో భాగంగా ఎం బాజాలో పాల్గొన్న ప్రతీ విద్యార్థి బాజా అస్సెస్మెంట్ టెస్ట్ అనే సమగ్ర పరీక్షకు హాజరయ్యారు. ఇందులో సాధించిన ప్రతిభ ఆధారంగా సంస్థలు అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి, ఆన్లైన్ అంచనాలు, గ్రూప్ డిస్కర్షన్, సాంకేతిక ఇంటర్వ్యూలు, హెచ్ ఆర్ ఇంటర్వ్యూల వంటి పద్ధతి ద్వారా నియామక దశలకు ఆహ్వానించాయి. ఈ సందర్భంగా బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డా. మురళీకృష్ణ మాట్లాడుతూ.. హెచ్ఎర్ మీట్ ద్వారా పరిశ్రమలకు ఇప్పటికే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమైన ప్రతిభావంతులైన అభ్యర్థుల సమూహం లభించిందని వెల్లడించారు. ఫలితంగా విద్యార్థులు ఉద్యోగావకాశాల కోసం మాత్రమే కాకుండా నేరుగా పరిశ్రమల్లో అన్నారు. విద్యార్థుల విద్యా పర్యటన..నర్సాపూర్ పట్టణ సమీపం లోని బీవీఆర్ఐటీ కళాశాలను శివంపేట్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 100 మంది విద్యార్థులు అలాగే 10 మంది అధ్యాపకులు సోమవారం సందర్శించారు. విద్యార్థులను రెండు బ్యాచులుగా విభజించి తద్వారా ప్రతీ విద్యార్థికి అన్ని సౌకర్యాలను సమగ్రంగా వీక్షించే అవకాశం లభించింది.

## రాజ్యసభ సీటు మాదిగలకు కేటాయించాలి : మంద కుమార్ మాదిగ




**హనుమకొండ చౌరస్తా, మార్చి 2:** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సీటు మాదిగలకు కేటాయించాలని ఎమ్మెస్పీ జాతీయ నేత మందకుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యసభ సీటును మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగల ఎమ్మెల్యే స్థానాలు తగ్గించి మాలలకు కేటాయించడం మాదిగ జాతికి తీరని అన్యాయం కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్లమెంటు స్థానాలు ఉంటే ఒకటి కూడా మాదిగలకు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతిని మోసం చేసిందన్నారు. నామినేట్ పదవులల్లో మాదిగలకు అవకాశాలు రావాలని ముఖ్యమంత్రి ఇప్పటికైనా మాదిగ జాతికి తీరని అన్యాయం చేయకుండా రాజ్యసభ సీట్లు వెంటనే కేటాయించాలని లేని పక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ, రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు మాదిగ పాల్గొన్నారు..

## 'మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**కోదాడ, మార్చి 02 :** మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్‌లో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతృదేవోభవ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులకు గుండె, ఎముకల వ్యాధులకు నిపుణులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ, గుండపునేని నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ రాచర్ల కమలాకర్, ఉపాధ్యక్షులు బొగ్గారపు రేఖా రాణి, మంజుల, స్వాతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## రేవంత్ తప్పులు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా ?

**హైదరాబాద్ :** యూపీలో మాదిరిగానే తెలంగాణాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పేద ప్రజల ఇళ్లను నేలమట్టం చేస్తున్న విషయం రాహుల్ గాంధీ కి తెలియదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అరాచకాలపై మౌనంగా ఎందుకుంటు న్నారో




చెప్పాలని డిమాండ్ చేశారు .గత రెండున్నర ఏళ్లలో రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారు.. వెళ్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి మాత్రం ముందుకు పోవటం లేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో అధికారులు పేదల ఇండ్లను కూల్చివేయడం తో ప్రస్తుతం గాజాలా మారిందని పేర్కొన్నారు. యుద్ధం జరిగితే ఎలా ఉంటుందో ఇప్పుడు వెలుగుమట్ల పరిస్థితి అలానే ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఖమ్మం వెళ్లి రోడ్డున పడ్డ ప్రజల దీనస్థితిని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం పార్లమెంట్‌లో రాహుల్ కొట్లాడాలని కోరారు. పేద ప్రజల ఇళ్లు కూల్చిన చోటే కట్టించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరు

**మంచిర్యాల :** అక్రమ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ( కు బెయిల్ ( మంజూరయ్యింది. కోర్టు రూ. 25వేల పూచీకత్తుతో, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సోమవారం ఉదయం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను వాయిదా వేసిన కోర్టు సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ బాల్కసుమన్‌కు బెయిల్ రాకుండా అడుగడుగునా అడ్డుపడింది. బెయిల్ పిటిషన్‌పై



మంచిర్యాల కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పోలీసులతో జిల్లా కోర్టులో అప్పీల్ చేయించింది. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన జిల్లా కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఇక బెయిల్ పిటిషన్‌పై లంచ్ తర్వాత తీర్పును వెల్లడించింది. గత 15 రోజులుగా ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ అగ్ర నాయకులు పరామర్శించి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందింది. అయితే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ అడ్డుకుని చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు మరో 20 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలులో బంధించింది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com